మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 08 గురువారం 05 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి



3లో..

## ఆపరేషన్ సిందూర్..

- కూలిన 9 పాకిస్థానీ యుద్ధ విమానాలు




మన గళం,న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఓ రిపోర్టు ప్రకారం ఆ దేశ వైమానిక దళానికి చెందిన ఆరు యుద్ధ విమానాలు నేలకూలాయి. దీంతో పాటు రెండు హై వాల్యూ సర్వియలెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్, పది 2లో..

# నన్ను జైల్లో వేశారని.. జగన్‌ను వేయాలంటే ఎలా..

## కేబినెట్‌లో సీఎం చంద్రబాబు

- అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే చర్యలు తీసుకోవాలి
- మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి' ముఖ్యమంత్రి సూచించారు
- ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు



అమరావతి, మన గళం,: ఏపీ కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను జైల్లో పెట్టారని.. జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది.. అది కరెక్ట్ కాదు కదా' అని మంత్రులతో సీఎం అన్నారు. ఈరోజు (బుధవారం) సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. 'జగన్ తప్పు చేశాడు కదా? మనం ఎందుకు 2లో..

## స్టీల్, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు..

- ఉత్తర్వులపై సంతకాలు చేసిన ట్రంప్



మన గళం, ఖ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ తాజాగా సంతకాలు చేశారు. టారిఫ్‌లు 2లో..

## కోతులపైకి గొడ్డలి విసిరిన వ్యక్తి..

- కుమారుడి మెడ తెగి మృతి



మన గళం, లక్నో: ఇంటి ఆవరణలోకి వచ్చిన కోతుల వల్ల కుమారుడికి హాని కలుగుతుందని వ్యక్తి భావించాడు. తరిమేందుకు కోతులపైకి గొడ్డలి విసిరాడు. అయితే రెండేళ్ల కుమారుడి మెడ తెగడంతో ఆ బాలుడు మరణించాడు. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. రెండేళ్ల ఆరవ్ ఇంటి వద్ద ఆడుకుంటున్నాడు. కోతుల గుంపు ఆ ఇంటి ఆవరణలోకి వచ్చింది. కాగా, కోతులు తన కొడుకుపై దాడి చేస్తాయని తండ్రి లఖన్ సింగ్ ఆందోళన చెందాడు. మేడపైకి వెళ్లిన అతడు కోతులను తరిమేందుకు గొడ్డలి విసిరాడు. అయితే దురదృష్టవశాత్తు ఆరవ్‌కు గొడ్డలి తగిలింది. ఆ బాలుడి మెడ తెగడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా ఆ చిన్నారి అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వకుండానే బాలుడి మృతదేహానికి అంత్యక్రియలు 2లో..

## ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం..

- తప్పుడు ఇంజెక్షన్‌తో ఆరుగురు పేషెంట్‌లు మృతి




మన గళం,ఆస్పత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఆరు నిండు ప్రాణాలను బలితీసుకుంది. చికిత్స పొందుతున్న రోగులకు నర్సు తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వడంతో వారు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లా కేంద్రంలో గల సాహిద్ లక్ష్మణ్ నాయక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆస్పత్రి ఐసీయూ, సర్జికల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులు నిన్న రాత్రి వేళ గంటల వ్యవధిలో ప్రాణాలు కోల్పోయారు. వాళ్లు మరణించడానికి కొన్ని నిమిషాల ముందు 2లో..


## ఢిల్లీలో కుప్పకూలిన భవనం..

- శిథిలాల కింద ఐదుగురు..!



మన గళం, దేశ రాజధాని ఢిల్లీలో ఓ వాణిజ్య భవనం కుప్పకూలింది. భవన శిథిలాల కింద నలుగురైదుగురు చిక్కుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఢిల్లీలోని 2లో..

## పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం క్రూరమైనది



- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

మన గళం, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నారాయణ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ మాట్లాడిన సనాతన ధర్మంపై నేను ప్రశ్నిస్తే నన్ను విమర్శిస్తున్నారు. అసలు సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా.. పవన్ అభిమానులను నేను అడిగే ప్రశ్న అదే. అసలు సనాతనంలో విడాకులనే మాటనే ఉండదు. ఒక్కసారి పెళ్లి చేసుకున్న తర్వాత సనాతన ధర్మంలో భర్త ఎంత వేధించిన ఎంత హింసించిన 2లో..

## వంద వేగంతో వెళ్తున్న కారు..

- గుట్కా ఉమ్మేందుకు డోర్ తెరిచిన డ్రైవర్,



మన గళం, రాయ్‌పూర్: వంద కిలోమీటర్ల వేగంతో కారు దూసుకెళ్తున్నది. గుట్కా ఉమ్మేందుకు డ్రైవర్ డోర్ తెరిచాడు. దీంతో ఆ కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. కారులో ఉన్న వారు బయటకు ఎగిరిపడ్డారు. ఒకరు మరణించగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన 2లో..

# ఆపరేషన్ సిందూర్..

మొదటిపేజీ తరువాయి ఆర్మ్డ్ డ్రోన్లు, ఒకటి సీ-130 హెరిక్యూల్స్ ట్రాన్స్‌పోర్టు విమానం ధ్వంసమైనట్లు తెలుస్తోంది. పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ వైమానిక, సైనిక దళానికి భారీగా నష్టం జరిగినట్లు అంచనా వేశారు. పాకిస్థాన్‌లోని పంజాబ్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలో జరిగిన వైమానిక దాడుల్లో పాకిస్థాన్ వైమానికి దళానికి చెందిన విమానాలు నేలకూలినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. రేడార్ ట్రాకింగ్, థర్మల్ సిగ్నేచర్ ద్వారా పాక్ విమానాలు కూలిన విషయాన్ని కన్ఫర్మ్ చేసినట్లు రక్షణ వర్గాలు పేర్కొంటున్నాయి. భారతీయ మిస్సైల్ వ్యవస్థలు ఆ సిగ్నల్స్ అందుకున్నట్లు తెలుస్తోంది. పేల్చివేత తర్వాత పాక్ విమానాలకు చెందిన ట్రాకింగ్ సమాచారం లభ్యంకావడంలేదన్నారు. నాలుగు రోజులు జరిగిన సమరంలో.. హై వాల్యూ నిఘా ఎయిర్‌క్రాఫ్ట్ కూల్చివేత కీలకమైందని పేర్కొన్నారు. 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ వ్యవస్థను లాంగ్ రేంజ్ మిస్సైల్ సుదర్శన్‌తో చిత్తు చేసినట్లు చెప్పారు.

స్వీడన్ దేశానికి చెందిన ఎయిర్‌బార్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్ ను కూల్చినట్లు రిపోర్టు ద్వారా తెలుస్తోంది. పాకిస్థాన్‌లోని బోలారి ఎయిర్‌బేస్‌లో ఆ సిస్టమ్ ఉన్నది. ఎయిర్ టు సర్ఫేస్ క్రూయిజ్ మిస్సైల్ దాడి ద్వారా దాన్ని నాశనం చేశారు. ఎయిర్‌క్రాఫ్ట్ హ్యాంగర్ హౌజింగ్ ధ్వంసానికి చెందిన శాటిలైట్ చిత్రాలను రిలీజ్ చేశారు. మరో ఆపరేషన్‌లో సీ-130 హెర్క్యూల్స్ విమానాన్ని కూల్చేశారు. పాకిస్తానీ పంజాబ్‌పై జరిగిన డ్రోన్ దాడిలో ఆ విమానం కూలింది. సీ-130ని లాజిస్టికల్ సపోర్టు కోసం వినియోగిస్తారు. ముల్తాన్ వద్ద ఆపరేట్ చేస్తున్న దాన్ని డ్రోన్ దాడితో కూల్చేశారు. రఫేల్, సుఖోయ్ 30 ద్వారా చైనాకు చెందిన వింగ్ లూంగ్ సిరీస్ డ్రోన్లను నేలకూల్చారు. సింగిల్ స్ట్రయిక్‌లో యూసీఏవీలను పేల్చినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సింధూర్‌కు కౌంటర్‌గా ఆపరేషన్ బుయాన్ ఉన్ మార్సూస్‌ను పాకిస్థాన్ నిర్వహించింది. అయితే భారత్ అంచనా వేసిన దాని కన్నా అదనంగా మరో ఏడు ప్రాంతాల్లో పాక్‌కు నష్టం జరిగినట్లు ఆపరేషన్ బుయాన్ రిపోర్టు ద్వారా స్పష్టమైంది. పెషావర్, జాంగ్, హైదరాబాద్(సింధ్), గుజరాత్, బహవాల్‌నగర్, అటోక్,చోర్ ప్రాంతానలు కూడా ఇండియా టార్గెట్ చేసినట్లు రిపోర్టు ద్వారా వెల్లడైంది.

## స్టీల్, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు..

మొదటిపేజీ తరువాయి అమెరికా కాలమానం ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 12:01 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. యూకేతో వాణిజ్య ఒప్పందం అమలులో ఉన్న నేపథ్యంలో వారికి మాత్రం టారిఫ్‌లు 25 శాతంగానే ఉండనున్నాయి. కాగా, స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. స్వదేశీ స్టీల్ పరిశ్రమను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల స్థానిక స్టీల్ పరిశ్రమకు ఊతం వస్తుందని, జాతీయ సరఫరా పెరుగుతుందని, దీంతో చైనాపై ఆధారపడే సందర్భాలు తగ్గుతాయని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా స్టీల్ పరిశ్రమ అభివృద్ధి కోసం 14 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే ఆ డీల్‌కు చెందిన తుది నిర్ణయం ఇంకా తీసుకోవాల్సి ఉందన్నారు. స్టీల్ పరిశ్రమలో ఇక నుంచి ఉద్యోగులు తీసివేత ఉండదని, ఔట్ సోర్సింగ్ కూడా ఉండదన్నారు. ప్రతి స్టీల్ పరిశ్రమ కార్మికుడికి 5 వేల డాలర్ల బోనస్ అదనంగా వస్తుందని పెన్సిల్వేనియాలోని పిట్స్‌బర్గ్‌లో జరిగిన ర్యాలీలో ట్రంప్ చెప్పుకొచ్చారు.

## ఢిల్లీలో కుప్పకూలిన భవనం..

మొదటిపేజీ తరువాయి రోహిణి ఏరియాలోగల సెక్టార్ 7లో బుధవారం సాయంత్రం 4.15 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీమ్స్ ఘటనా ప్రాంతానికి చేరుకున్నాయి. స్థానిక పోలీసులు, అధికార యంత్రాంగంతో కలిసి రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాలను తొలగించి బాధితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. భవనం కూలినట్లు తమకు సాయంత్రం 4.15 గంటలకు సమాచారం వచ్చిందని, ఆ వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టామని ఢిల్లీ ఫైర్ డిపార్టుమెంట్‌కు చెందిన అసిస్టెంట్ డివిజినల్ ఆఫీసర్ ఆర్కే సిన్హా చెప్పారు.

# నన్ను జైల్లో వేశారని.. జగన్‌ను వేయాలంటే ఎలా..

మొదటిపేజీ తరువాయి చర్యలు తీసుకోకూడదు' అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా.. 'అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి' ముఖ్యమంత్రి సూచించారు. ఇది వరకు నేరస్థులు ప్రభుత్వానికి బయపడి వెళ్ళిపోయేవారని.. ఇప్పుడు మనం నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరం చేసి మళ్ళీ ప్రభుత్వంపైనే నిందలు వేసే పరిస్థితి నేడు నెలకొందని తెలిపారు. గంజాయ్ బ్యాచ్ నేరాలు చేసిందని.. తప్పులు చేసి.. తిరిగి ప్రభుత్వంపైనే నెడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది మంత్రులు బాగా పనిచేశారని.. ఇంకా కష్టపడాలని.. ఈ ఏడాది ఏం చేశారనేది ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. రాబోయే ఏడాదికి ప్లాన్ చేసుకోవాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలు బాగా చేశామని, కానీ ఏం చేసినా జనాన్ని ఎంపవర్ చేయాలని మంత్రులకు తెలిపారు.

పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తుందన్నారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తోందని.. ఆలస్యం అయితే ప్రతీ ఏడాది వ్యయం పెరుగుతుందని అన్నారు. నిధుల సమీకరణ కూడా జరుగుతోందన్నారు. పోలవరం, బనకచర్లకు కేంద్రం, రాష్ట్రం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు, హైబ్రిడ్ అన్యూటీ మోడల్లో కూడా నిధులు వస్తాయని అన్నారు. క్వాంటం వ్యాలీని చేయాలని.. 2026 జనవరికి కార్యరూపం తీసుకురావాలని వెల్లడించారు. క్వాంటం వ్యాలీ బిల్డింగ్ డిజైన్స్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చూపించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. ఈ నెల 15న తిరుపతిలో సినిమా సెలబ్రిటీలతో యోగా నిర్వహించాలని తెలిపారు. టూరిజం మంత్రి వెళ్లి సెలబ్రెటీలను ఆహ్వానించాలని.. తాను కూడా కొంత మందికి ఫోన్లు చేసి చెబుతానని సీఎం అన్నారు. 1983లో మహానాడుకు షర్టులు పసుపునీళ్లలో ముంచుకుని అటెండ్ అయ్యారని.. అప్పటి నుంచి మహానాడు నిర్వహిస్తున్నారన్నారు. వాతావరణం బాగా సహకరించిందని.. ఇది వరకు సమ్మర్‌లో అల్లాడిపోయామన్నారు. కానీ ఇప్పుడు వాతావరణం మంచిగా సహకరించిందని అన్నారు. ఈ సారి మహానాడు బాగా జరిగింది... కార్యకర్తలు కూడా బాగా వచ్చారని కేబినెట్ సమావేశంలో తెలిపారు.

సీఎంకు మంత్రుల అభినందనలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా సీఎంకు మంత్రులు అభినందలు తెలిపారు. కూటమిలోని పక్షాల మధ్య సమన్వయం బాగా ఉందని సీఎం అన్నారు. పీ4కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గం వరకు వెళ్ళాలని మంత్రులకు సూచించారు. విజయ మాల్య లాంటి వాళ్ళు డబ్బులు తిని వెళ్ళిపోయారని.. రాజకీయ ముసుగులో ఉండి జగన్ నేరాలు చేస్తున్నారని విమర్శించారు. నేరస్థులను కూడా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.

జగన్, మిథున్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందు జైలుకు వెళ్తారనే అంశంపై వైసీపీలో చర్చ జరుగుతోందన్నారు. తప్పులు చేసిన వారు ఎవరు కూడా తప్పించుకోకూడదని స్పష్టం చేశారు. చట్టం, న్యాయ ప్రకారం వెళ్ళాలని సీఎం తెలిపారు. నేరస్థుడు నేరం చేసి బయటకు వెళ్లిన తరువాత అతను ఏం చేస్తున్నాడనేది తెలుసుకోవాలన్నారు. ఆ సిస్టం వెంటనే అమలు చేయాలని చెప్పారు. నదుల అనుసంధానంపై కేంద్రం సానుకూలంగా ఉందంటూ సీఎం సంతోషం వ్యక్తం చేశారు. పోలవరం, బనకచర్లను చేపట్టి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు.

కేబినెట్‌లో యువగళం గురించి మంత్రి లోకేష్ ప్రస్తావిస్తూ.. యువగళం ప్రభుత్వానికి బ్రేక్ త్రూ అని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రావడానికి, అధికారాన్ని అనుభవించడానికి యువగళం పాత్ర కూడా ఉందని సీఎం అన్నారు. గత ఏడాది ఇదే రోజు మనం ఊహించని విజయం లభించిందన్నారు. ప్రజలు ఆశయాలకు, అంచనాలకు అనుగుణంగా పని చేయాలని ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## కోతులపైకి గొడ్డలి విసిరిన వ్యక్తి..

మొదటిపేజీ తరువాయి నిర్వహించారు. మరోవైపు భార్యతో గొడవ వల్ల లఖన్ సింగ్ తన కుమారుడ్ని గొడ్డలితో నరికి హత్య చేశాడని బావమరిది ఆరోపించాడు. అయితే కోతులు మేడపై నుంచి ఇనుప రాడ్లను జారవిడిచాయని, బాలుడి తలకు తగలడంతో చనిపోయినట్లు లఖన్ సింగ్ బంధువు తెలిపాడు. కాగా, బాలుడి మరణంపై పోలీసులు ఎలాంటి అనుమానం వ్యక్తం చేయలేదు. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనగా భావించారు.

## వంద వేగంతో వెళ్తున్న కారు..

మొదటిపేజీ తరువాయి జరిగింది. చకర్ భట ప్రాంతానికి చెందిన 31 ఏళ్ల జాకీ గెహి బట్టల వ్యాపారి. ఆదివారం రాత్రి ఒక పార్టీలో పాల్గొన్నాడు. తనను పికప్ చేసుకోవాలని స్నేహితుడు ఆకాష్ చందానీకి ఫోన్ చేశాడు. దీంతో ఫ్రెండ్ పంకజ్ చాబ్రాతో కలిసి అతడు అక్కడకు చేరుకున్నాడు. పార్టీ తర్వాత సోమవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఈ ముగ్గురు ఇన్నోవా కారులో బయలుదేరారు. కాగా, ఆకాష్ కారు నడపగా ముందు సీటులో పంకజ్, వెనుక సీటులో జాకీ కూర్చొన్నారు. బిలాస్‌పూర్ - రాయ్‌పూర్ హైవేపై వంద కిలోమీటర్ల వేగంతో కారు దూసుకెళ్లింది. డ్రైవ్ చేస్తున్న ఆకాష్ అకస్మాత్తుగా డోర్ తెరిచి గుట్కా ఉమ్మాడు. దీంతో కారుపై నియంత్రణ కోల్పోయాడు. డివైడర్ వైపు దూసుకెళ్లిన కారు పలుసార్లు పల్టీలు కొట్టింది. అందులో ఉన్న ముగ్గురు బయటకు ఎగిరిపడ్డారు. గాల్లోకి ఎగిరిన జాకీ ఒక పోల్‌ను తాకడంతో తీవ్రంగా గాయపడి మరణించాడు. ఆకాష్, పంకజ్ తీవ్రంగా గాయపడ్డారు. మరోవైపు పలుమార్లు పల్టీలు కొట్టిన ఆ కారు చివరకు ఆగి ఉన్న మరో కారును ఢీకొట్టింది. దీంతో అందులో ఉన్న డ్రైవర్ కూడా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో ఇన్నోవా కారు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యం..

మొదటిపేజీ తరువాయి సిబ్బంది రెండో రౌండ్ ఇంజెక్షన్లు వేసినట్లు కుటుంబసభ్యులు చెబుతున్నారు. అర్ధరాత్రి సమయంలో ఓ నర్సు వచ్చి తమ పక్కన ఉన్న ముగ్గురు రోగులకు ఇంజెక్షన్ ఇచ్చారని, మా సోదరికి కూడా ఇచ్చారని, ఆ తర్వాత కొన్ని క్షణాలకే అందరూ నొప్పితో విలవిల్లాడుతూ చనిపోయారని ఓ మృతురాలి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆందోళన కొనసాగుతుండగానే.. మరో రోగి మరణించాడని, ఇవాళ (బుధవారం) ఉదయం కూడా ఐసీయూలో చికిత్స పొందుతున్న మరో రోగికి ఇంజెక్షన్ ఇచ్చారని, కాసేపటికే ఆ రోగి కూడా ప్రాణాలు కోల్పోవడంతో మృతుల సంఖ్య 6కు చేరిందని రోగుల కుటుంబసభ్యులు చెబుతున్నారు. చనిపోయిన రోగులంతా ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారని, సర్జరీ తర్వాత వారి ఆరోగ్యం మెరుగ్గానే ఉందని మృతుల కుటుంబసభ్యులు తెలిపారు. ఎప్పుడైతే ఇంజెక్షన్ డోసు ఇచ్చారో ఆ తర్వాతే వారి ఆరోగ్యం ఉన్నట్టుండి క్షీణించిందని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆస్పత్రి సిబ్బందిపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టంచేశారు. పోస్టుమార్టం తర్వాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. ఘటనపై ఆస్పత్రి యాజమాన్యం ఇంకా స్పందించలేదు. ఇదిలావుంటే కాంగ్రెస్ నేతలు వైద్య కళాశాల వద్ద ధర్నాకు దిగారు. నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త..

**- మృతదేహం వద్ద కూర్చొన్న తర్వాత సరెండర్**

మన గళం లక్నో: వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఒక వ్యక్తి తన భార్యను హత్య చేశాడు. మృతదేహం వద్ద గంట సేపు కూర్చొన్నాడు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. వేర్వేరు కులాలకు చెందిన అంగద్ శర్మ, నేహా ప్రేమించుకున్నారు. వారి కుటుంబాలు వ్యతిరేకించినప్పటికీ రెండేళ్ల కిందట గుడిలో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత కర్ణాటక వెళ్లారు. అంగద్ అక్కడ కార్పెంటర్‌గా పనిచేశాడు. కాగా, కొంత కాలం తర్వాత ఈ జంట గోరఖ్‌పూర్‌కు తిరిగి వచ్చింది. వాహన ఏజెన్సీలో నేహ పనిచేస్తున్నది. అయితే అర్ధరాత్రి వేళ ఎవరితోనో ఆమె ఫోన్‌లో మాట్లాడటాన్ని అంగద్ చూశాడు. అతడితో వివాహేతర సంబంధం ఉందని అనుమానించాడు. దీంతో ఈ దంపతుల మధ్య గొడవలు పెరిగాయి. మరోవైపు జూన్ 3న రాత్రి వేళ భార్యాభర్తల మధ్య మరోసారి గొడవ జరిగింది. ఆగ్రహించిన అంగద్ బరువైన వస్తువుతో నేహ తలపై కొట్టాడు. ఆ తర్వాత కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. బెడ్‌పై రక్తం మడుగులోపడి ఉన్న ఆమె మృతదేహం పక్కన గంటసేపు కూర్చొన్నాడు. ఆ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. నేహ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. అంగద్‌ను అరెస్ట్ చేశారు. నేహ కుటుంబం ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం క్రూరమైనది

మొదటిపేజీ తరువాయి అతడితోనే కాపురం చేయాలని సనాతనం చెబుతుంది. మరి సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు, పవన్ కళ్యాణ్ ఎలా విడాకులు తీసుకుని మూడు పెళ్లిల్లు చెసుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాటించే సనాతన ధర్మం చాలా క్రూరమైనది, అరాచకమైనది. ఎవరు దాన్ని సమర్థించినా వాళ్ళను అరెస్ట్ చేయాలి అని నారాయణ వెల్లడించారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిపై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని చెబుతున్నాడు. అసలు సనాతన ధర్మాన్ని సమర్థించే వారిని శిక్షించాలి అని నేను చెబుతున్నా.. అంటూ నారాయణ చెప్పుకోచ్చాడు.





గురువారం
05 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక


# కార్బయిడ్ (విబిసి) పరిశ్రమ వెంటనే తెరిపించాలి.
# కార్మికుల పిఎఫ్ బకాయిలను తక్షణమే చెల్లించాలి




- సిఐటియు నేతల డిమాండ్

మన గళం,కర్నూలు రూరల్ : కర్నూలు మండలం, దిన్నేదేవరపాడు గ్రామ పంచాయతీ పరిది లో ఉన్న కార్బయిడ్ పరిశ్రమ ను తక్షణమే తెరిపించాలని, కార్మికులకు చల్లించసలిన 7 కోట్ల రూపాయల పి.ఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈరోజు స్థానిక సుందరయ్య భవన్లో జరిగిన కార్మికుల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2018 నుండి కార్బయిడ్ పరిశ్రమ మూతపడడంతో కార్మికులు వీధుల పాలయ్యారు. పాత యాజమాన్యం కొత్త యాజమాన్యం మధ్య కోర్టులో కేసులు పెట్టుకోవడం వల్ల కార్మికులకు ఎటువంటి న్యాయం జరగడంలేదని కనీసం పీఎఫ్ బకాయిలైనపి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చెల్లించే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. కొత్తగా వచ్చిన యాజమాన్యం కామిని స్టీల్ వారు పి ఎఫ్ బకాయిలు కట్టకుండా పరిశ్రమలో ఉన్న స్క్రాబ్ తరలించే ప్రయత్నం చేయడం మానుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే కార్మికుల కుటుంబాలు ఆగ్రహంతో ఉన్నారని ఇలాంటి సందర్భంలో మేనేజ్మెంట్ కావ్వింపు చర్యలకు పాల్పడకుండా ఉండాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని కార్బయిడ్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు రావాల్సిన పిఎఫ్ బకాయలు చెల్లించేలా యాజమాన్యంపై వత్తిడి తేవాలని,, పరిశ్రమను తిరిగి తేరిపించి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు లక్షన్న భాస్కర్ రెడ్డి ఆదిశేషన్న, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి




- ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్

మన గళం,కర్నూలు సిటి : కర్నూలు నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి గారికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు నగర ఉపాధ్యక్షులు ఆర్యన్ సహాయ కార్యదర్శి ఆదిత్య , పృథ్వీ మాట్లాడుతూ నగరంలోని ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలు ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐసీలు, ఓలంపియాడ్, సీబీఎస్ఇ ఇ అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. ఆటస్థలం లేకుండా, సరైన విద్యా అర్హత లేని వారితో విద్యను బోధిస్తున్న కళాశాలలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలుకు విరుద్ధంగా నడుస్తున్న కళాశాలలను గుర్తించి కళాశాల గుర్తింపు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రుత్విక్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలి

- శాంతియుత సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.
- నిబంధనలు పాటించాలి... పోలీసులకు సహాకరించాలి.
- చట్టం ముందు అందరూ సమానులే , చట్టాలకు లోబడి ఉండాలి.
- సోషల్ మిడియాలో వచ్చే వదంతులను నమ్మకూడదు
- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




మన గళం,కర్నూలు క్రైం : ప్రజలు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ సంధర్బంగా బుధవారం జిల్లా ఎస్పీ గారు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ నెల 7 వ తేదిన బక్రీదు పండుగ సంధర్బంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు నగరంలోని వివిధ వర్గాలకు చెందిన సామాజిక మత పెద్దలతో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు మాట్లాడుతూ ప్రజలు కుల, మతాలనే బేధం లేకుండా భక్తి ప్రపత్తులతో అధ్యాత్మిక వాతవరణంలో పండుగలను జరుపుకోవాలన్నారు. అందరూ కలిసి మెలిసి సోదర భావంతో శాంతియుతంగా ఉండాలన్నారు. చట్టం ముందు అందరూ సమానులే, చట్టాలకు లోబడి ఉండాలన్నారు. చట్టాలను గౌరవించాలన్నారు. ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. చట్టాన్ని చేతుల్లోకి చేతుల్లో తీసుకోకుండా సమాచారం ఇస్తే పోలీసుల పరంగా న్యాయం చేస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కర్నూలు జిల్లా మతసామరస్యానికి ప్రతీకగా కొనసాగుతుందన్నారు. ఎక్కడైనా సమస్యలుంటే డయల్ 100 కి గాని, స్థానిక పోలీసులకు గాని తెలియజేయాలన్నారు ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతను పటిష్టం చేస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా గారు మాట్లాడుతూ సుహృద్భావ వాతావరణం కల్పించడం కోసం కృషి చేయాలన్నారు. సమయస్ఫూర్తితో ఉండాలన్నారు. వదంతులు నమ్మకూడదన్నారు. సమాజంలో అందరూ సమిష్టి గా ఉంటూ బక్రీదు పండుగ, త్వరలో వచ్చే వినాయకచవితి పండుగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకుంటూ పోలీసులకు సహకరించాలన్నారు. కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ పరిధిలోని బాలజీ నగర్ %-% స్టాంటన్ పురం మధ్యలో ఒక పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని మత పెద్దలు జిల్లా ఎస్పీ గారికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు ఇంచార్జ్ డిఎస్పీ శ్రీనివాసాచారి, మత పెద్దలు, ప్రభుత్వ ఖాజీ మౌలానా షేక్ అబ్దుల్ సలాం, మౌలానా సయ్యద్ జాకీర్ అహమ్మద్ రషాధి, సందడి చంద్రశేఖర్, గోరంట్ల రమణ, ఇంథియాజ్ ఖాన్ , షాన వాజ్, సిఐలు... తేజమూరి, కేశవరెడ్డి, రామయ్యనాయుడు, నాగరాజా రావు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు
- యస్ఏపి క్యాంపు బైపాస్‌పై వాహనాల ప్రయాణం



మనగళం, కర్నూలు :నగర పరిధిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. బుధవారం ఆయన యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్ళారి చౌరస్తాలో వాహనాల రద్దీని నియంత్రించాలనే రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు, యస్ఏపి క్యాంపులో బైపాస్ రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. 130 మీటర్ల బైపాస్ రహదారి నిర్మాణం నిర్మించి, యస్ఏపి క్యాంపు అంతర్గత రహదారికి అనుసంధానం చేసి, హైదరాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను ఇంటర్ నేషనల్ ఫంక్షన్ సమీపంలో నుండి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోకి చేరుకునేలా చర్యలు చేపట్టామన్నారు. తద్వారా బళ్ళారి చౌరస్తాలో ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. రూ.85 లక్షలతో పనులను చేపట్టామని, ఇప్పటికే డబ్లూబియం రహదారి పూర్తి అయిందని, మధ్యనున్న గేటును సైతం తొలగించడం జరిగిందన్నారు. బుధవారం నుండి వాహనాల ప్రయాణం మొదలైందని, త్వరలో బైపాస్ రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు. అంతకుముందు బుధవారపేట, సి.క్యాంపు రైతుబాజార్, అశోక్ నగర్, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. 15వ వార్డు బుధవారపేట మైదానంలో రూ.40 లక్షలతో చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. మొక్కలు, నడకబాట, వ్యాయమ పరికరాల పనులు పూర్తి అయ్యాయని కమిషనర్ తెలిపారు. అలాగే మారెమ్మ గుడి దగ్గర ప్రధాన మురుగు కాలువ వద్ద ప్రజలు వ్యర్థాలు వేయకుండా రక్షణ వలయం ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రైతు బజార్ నందు ర్యాంపు, రేకు షెడ్డు పనులను చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఆనంద్ థియేటర్ హంద్రీ నదిలో వ్యర్థాలు తొలగించాలని, ఒడ్డున పచ్చదనం పెంపొందించాలని కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, బిల్డింగ్ ఇంస్పెక్టర్ అంజాద్ బాష, పారిశుద్ధ్య తనిఖీదారులు అనిల్, రమేష్, టిపిఈలు మహేష్, రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో 2.38 లక్షల మందికి యోగా శిక్షణ




మనగళం, కర్నూలు :నగరంలోని 137 సచివాలయాల పరిధిల్లో 2,38,192 మంది పౌరులకు, మూడు విడతల్లో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్నట్లు నగరపాలక అదనపు ఆర్జీవి కృష్ణ తెలిపారు. బుధవారం బిర్లా కాంపౌండ్‌లోని ఖానా ఖజానా వద్ద అదనపు కమిషనర్ 'స్ట్రీట్ యోగా'లో పాల్గొని, ఆసనాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమాలను, నగరంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో 2,19,377 లక్షల మందిని యోగా యాప్‌లో నమోదు చేసి ఉచిత శిక్షణ ఇవ్వాలని ఆదేశించగా, ఆ సంఖ్యకు దాటి 2,38,192 మంది యోగా ఉచిత శిక్షణకు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు. వారందరికీ ఆయా సచివాలయ పరిధిలో కార్యదర్శుల ద్వారా మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, తొలి దశ ప్రక్రియ ఇప్పటికే జరుగుతుందని చెప్పారు. వారంలోగా 2.38 మందికి శిక్షణ పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా యోగా యాప్‌లో నమోదు చేసుకున్న వారంతా ఈ నెల 21న నగరంలో నిర్వహించనున్న మెగా యోగా డే కార్యక్రమంలో పాల్గొనాలని అదనపు కమిషనర్ కోరారు. అనంతరం లక్ష్మీపురం, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అదనపు కమిషనర్ అకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టిక పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయా ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్యం అందించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులు రానీయకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, యోగా సంఘం కార్యదర్శి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# సిసిఆర్సి కార్డులను కౌలు రైతులకు పంపిణీ చేయండి

**– నిత్యవసర సరుకులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేయండి**
**– పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల :జిల్లాలోని అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ప్రభుత్వ చౌక దుకాణాల నిత్యవసర సరుకుల పంపిణీ, పబ్లిక్ పర్సెప్షన్, సిసిఆర్సి కార్డులు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై తహశీల్దార్లు, ఆర్డీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో అర్హులైన కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులను పంపిణీ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. సిసిఆర్సి కార్డుల పంపిణీకి సంబంధించి ఇప్పటి వరకు కేవలం 1606 సిసిఆర్సి కార్డులను మాత్రమే పంపిణీ చేశారన్నారు. పగిడ్యాల, పాణ్యం మండలాల్లో తక్కువ శాతం పంపిణీ చేయడం జరిగిందని, ప్రభుత్వం నిర్దేశించిన 30 వేల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని జూన్, జూలై మాసపు చివరిలోగా పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల నుండి ప్రభుత్వ చౌక దుకాణల నుండే నిత్యవసర సరుకుల పంపిణీని తాసిల్దార్ లు పరిశీలించాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణల డీలర్లు ప్రతి ఎఫ్పి షాపు వద్ద దుకాణం నెంబరు, సమయ వేళలు పేర్కొంటూ ఉన్న బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సరకుల నిల్వల వివరాలతో పాటు సరకుల వివరాలను కూడా బోర్డులో వ్రాసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ చౌక దుకాణలను పరిశుభ్రంగా ఉంచుకునేలా తహశీల్దార్లను డీలర్లతో సమావేశం నిర్వహించుకొని వారికి అవగాహన కల్పించాలన్నారు. ఉ.8 గంటల నుండి మ.12 గంటల వరకు సా.4 గం.ల నుండి 8 గం.ల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడంతోపాటు మ.12 నుండి సా.4 గం.ల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యవసర వస్తువులు డీలర్లు పంపిణీ చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ పర్సెప్షన్ కు సంబంధించి

ప్రభుత్వ పథకాల పట్ల ప్రజాభిప్రాయాలను మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. దీపం పథకం క్రింద లబ్ధిదారులకు అందజేసే ఉచిత గ్యాస్ సిలిండర్లకు రసీదులో ఉన్న ధర కంటే ఎక్కువ ధరను గ్యాస్ డెలివరీ బాయ్స్ తీసుకోవడం జరుగుతుందని వాటి వల్ల ప్రజల నుండి మిశ్రమ స్పందన వస్తుందని అందుకు అధిక ధరలు వసూలు చేయకుండా ఉండేలా వాటిపై దృష్టి సారించాలని సంబంధిత గ్యాస్ డెలివరీ ఏజెన్సీలకు కౌన్సిలింగ్ ఇవ్వాలని తహశీల్దార్లు, ఆర్డీఓలను కలెక్టర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో పరిష్కరించడంతో పాటు రీఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సరైన ఎండార్స్మెంట్ ఇచ్చేలా చూడాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి రైతుల వివరాలను అప్డేట్ చేయడం జరిగిందని, రైతులు నీటి పన్నులు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. సదరు నగదు ద్వారానే కెనాల్స్ నిర్వహణ పనులు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.







# నంద్యాల జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం




మనగళం, నంద్యాల :ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో మూడు రోజుల జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం జూన్ 4 నుండి 6 వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని డీపీఎంయూ,ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో శిక్షణలో రాష్ట్ర స్థాయి శిక్షకులు, జిల్లా స్థాయి శిక్షకులు, మరియు డీపీఎంయూ సిబ్బంది పాల్గొన్నారు. మొదటి రోజు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ, "ప్రతి గ్రామ రైతు పీఎండీఎస్ పంటను అవలంబించి, ఏ-గ్రేడ్ మరియు ఏటీఎం మోడల్స్ అమలు చేయాలి. దీని ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి. డివిజన్ స్థాయిలో నిర్వహించే శిక్షణల సమయంలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్‌పై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలి" అన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజ్ మాట్లాడుతూ, "ఉద్యాన పంటలలోనూ పీఎండీఎస్ పద్ధతులు అమలు చేయడం ద్వారా రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మరింతగా ఆకర్షించవచ్చు. ఇది జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది" అన్నారు, డీడీఏ చెన్నయ్య ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. రైతు సాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విస్తరణ కోసం వ్యవసాయ మరియు అనుబంధ శాఖలన్నీ కలసి ఒక టీమ్ వర్క్ గా పనిచేయాలని పిలుపునిచ్చింది. ఈ శిక్షణ ద్వారా శిక్షకులుగా తయారవుతున్న సిబ్బందికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నారు. తదుపరి కార్యక్రమంగా జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి జూన్ 12, 13, 14 మరియు 19, 20, 21 తేదీలలో రెండు విడతలుగా డివిజన్ స్థాయి శిక్షణలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ సందర్భంగా ఈవీసి విజయ్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రాజశేఖర్, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ డైరెక్టర్లు డిల్లీ రావు, శ్రీనివాసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. వారు ప్రకృతి వ్యవసాయ విధానాలు,ఏటీఎం, ఏ-గ్రేడ్ మోడల్స పీఎండీఎస్ ఆర్డీఎస్, 365 రోజులు పంట కవరేజీ, జీవామృతం తయారీ వంటి కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేంద్ర రెడ్డి , అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం, కన్సల్టెంట్ రాజేశ్వర్ , ఏడీఏ సరళమ్మ, ఏవోలు, జిల్లా స్థాయి శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన ముగించి ఏడాది గడిచింది



**– రాష్ట్రంలో సుపరిపాలన ప్రారంభమై కూడా సంవత్సరం అయింది**

మనగళం, నంద్యాల :సుపరిపాలన మొదలై ఏడాది కార్యక్రమాన్ని బుధవారం నంద్యాలలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన పి.ఎ.వీ.కాంప్లేక్స్ నందు గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేనా పార్టీ నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో జనసైనికులు,వీర మహిళలు ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమంలో జనసేనా పార్టీ వీరమహిళలుసంతోషం వ్యక్తం చేస్తు ముగ్గులు వేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాక్షస పాలన ను కొనసాగించిందని కానీ ప్రజలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కు ఆదరించి పట్టం కట్టారు.అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో కు సంబంధించి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటుంది. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరింత మెరుగైన సుపరిపాలను అందించి ప్రజలందరినీ అన్ని విధాల ఆదుకుంటుందని ఈ సందర్భంగా రాచమడుగు తెలిపారు. నిన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెనాలికి వెల్లి రౌడీలకు మద్దతుగా వారికి సానుభూతి తెలిపేందుకు పోవడం చాలా హేయమైన చర్య అని ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు. యువకులను ఏ విధంగా మభ్యపెడుతున్నారు అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రాయుడు,రాచమడుగు రాంబాబు, జనసైనికులు శివ శేఖర్, రాజు, చిన్నా, పార్టీ వీర మహిళలు రాచమడుగు లక్ష్మీదేవి, జ్యోతి, మల్లేశ్వరి, ఆశాఉషా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు మండలం ఎర్రదొడ్డి మజీర చిల్లా బండగ్రామంలో ఉపాధి హామీ గురించి వివరణ ఇచ్చిన ఎంపీడీవో

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం ఎర్రదొడ్డి మజీర చిల్లా బండగ్రామంలో ఈరోజు ఎంపీడీవో రాముడు గారు ఉపాధి హామీ గురించి వివరంగా చెప్పడం జరిగింది.ఒకరోజుకీ కనీస వేతనం 302 రూపాయలు మరియు ఫారం పండు గుంతల గురించి వివరంగా చెప్పడం జరిగింది ఒక రైతుకు ఐదు ఎకరాలు లోపు ఉన్న రైతులకు పండ్లతోటలు వేసుకోవడం గురించి వారు తెలియజేశారు ఈ విధంగా పండ్ల తోటలు వేసుకున్న రైతులకు అధిక లాభాలు వస్తాయని వారు తెలియజేశారు కరువు పనికి వచ్చినటువంటి అభ్యర్థులు చాలామందికి వేతనాలు పడటం లేదని ఎంపీడీవో కి రైతులు తమ బాధలు చెప్పుకున్నారు 8 వ నెల నుంచి అమౌంట్ వేయడం లేదని మాకు న్యాయం చేయాలని వారు కోరారు న్ వివరంగా దీనికి సమాధానంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వానికి 1100 కోట్లు మంజూ చేయమని కోరడమైనదని ఈ రెండు మూడు రోజుల్లో మీ వేతనాలు మీకు ఇవ్వడం జరుగుతుంది వారు ఉపాధి హామీ కార్మికులకు హామీ ఇచ్చారు



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

1972 లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. 1972 జూన్ 5 వ తేది నుంచి 16 వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం అయింది. పర్యావరణ పరిరక్షణ సదస్సు లో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారు. 1973 లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రపంచ పర్యావరణ దినోత్సవమును జూన్ 5 తేదిన వేర్వేరు నగరాలలో విభిన్న రీతులలో అంతర్జాతీయ వైభవంగా జరుపుకుంటున్నారు. పర్యావరణాన్ని రక్షించటానికి ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించటానికి, అదే విధంగా కాలుష్య దుష్ప్రభావాలను తగ్గించటానికి పర్యావరణ పరిరక్షణకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నాయి. అదే విధంగా మన దేశంలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలుష్య నివారణ చర్యలకై పలు చట్టాలను రూపొందించి అమలు జరుపుతున్నది. అనాలోచిత మానవ చర్యల వల్ల కలుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించాలన్న బృహత్తర లక్ష్యంతో పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రకృతి నియమాలకు విరుద్ధంగా మనిషి చేస్తున్న పనుల వల్ల భూగోళం అ మితంగా వేడెక్కిపోతోంది. శిలాజ ఇంధనాలను విచ్చలవిడిగా వాడడం వల్ల వాయుకాలుష్యం పెచ్చు మీరుతోంది. పట్టణాలు, నగరాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోంది. వ్యవసాయంలో రసాయనాలు విచ్చలవిడిగా వాడుతూ పదికాలాల పాటు పది లంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం. తరిగిపోయే వనరులకు బదులు, తరగని, పునర్వినియో గించుకోగల వనరుల ఆధారంగా జరిగే అభివృద్దే సుస్థిరా భివృద్ధి. ఇదే ధరిత్రికి సుస్థిర భవిష్యత్తును చేకూరుస్తుంది. సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి. పంచభూతాలలో ఒకటిగా, భారతీయ సంస్కృతిలో భూమి భూదేవతగా భావించబడి, పూజింప బడడం కనిపిస్తుంది. భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా, కనీసం హాని కలిగించకుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయి. వ్యవసాయం కోసం విచ్చలవిడిగా వాడుతున్న రసాయనాలు భూమిని నిస్సారంగా, నిర్జీవంగా మార్చేస్తున్నాయి. జీవం కోల్పోయిన నేలలో దిగుబడులూ నాసిగానే ఉంటాయి. దీర్ఘకాలంలో దిగుబడులు మరీ తగ్గిపోయి ఆహార సంక్షోభాలకు దారితీసే ముప్పు పొంచి ఉందని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి ఆలివర్ డి షుట్టర్ గుర్తించారు. పర్యావరణ అనుకూల వ్యవసాయ విధానాల వైపు మళ్లడం తప్ప మరో మార్గం లేదని నివేదించారు. వ్యవసాయంలో రసాయనాలు వాడే విధానాలను ప్రపంచవ్యాప్తం చేయడంలో కీలకపాత్ర వహించింది అమెరికా. ధరిత్రి దినోత్సవం పేరిట పర్యావరణ పరిరక్షణ ఉద్యమం కూడా అమెరికాలోనే ప్రారంభం కావడం విశేషం. 50 ఏళ్ల క్రితం ఏప్రిల్ 22న గేలార్డ్ నెల్సన్ నేతృత్వంలో కాలుష్యకారక విధానాలకు నిరసనగా జనం ఉవ్వెత్తున ఉద్యమించారు.భారత ప్రభుత్వం 1981వ సంవత్సరంలో "వాయుకాలుష్య చట్టాన్ని ప్రవేశపెట్టింది. 1986వ సంవత్సరంలో "పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కూడా అమలులోకి తెచ్చింది.మొత్తం పరిశ్రమలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నాలుగు తరగతులుగా విభజించింది. ఆయా పరిశ్రమల నుండి వెలువడే కాలుష్య కారకాలను అనుసరించి అత్యధిక కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఎరుపు వర్గంగాను, మధ్యస్తంగా కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలను నారింజ వర్గంగాను, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లే వాటిని ఆకుపచ్చ వర్గంగా, కాలుష్యానికి ఆస్కారమివ్వని వాటిని తెలుపువర్గంగా వర్గీకరించింది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, బూడిద, విషవాయువులు వంటి వాటిని ఫిల్టర్లతో వడపోసి మాత్రమే వాతావరణంలోకి వదలాలి. ఇటువంటి పరిశ్రమలను, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, అణురియాక్టర్ల వంటి వాటిని జనుల నివాసాలకు దూరంగా కట్టాలి. రైళ్ళు, వాహనాలు వంటి వాటికి ఉపయోగించే పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు కాకుండా జీవ ఇంధనాలు వాడేలా చూడాలి. దీనివలన ఎంతో వాయు కాలుష్యం తగ్గుతుంది.భూమి, నీరు వంటి మౌలిక వనరులను గరిష్ట సామర్థ్యంతో వినియోగించాలి. వినియోగ అనుకూల సామర్థ్యాన్ని పెంచాలి. దూరదృష్టితో తరగని, పునర్వినియోగించు కోగల వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా సౌరశక్తి వినియోగం అధికంగా జరగాలి. గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను కనీస స్థాయికి తగ్గించ గలగాలి. అడువుల సంరక్షణ, పెంపకం, సుస్థిర యాజమాన్య పద్ధతులు, జీవవైవిధ్య సంరక్షణ జరగాలి. తెలంగాణలోని పరిశ్రమలన్నింటినీ కాలుష్య నియంత్రణ మండలి క్రమబద్ధంగా పర్యవేక్షిస్తోంది. ఈ పరిశ్రమలు ఎటువంటి కాలుష్యాన్ని విడుదల చేయకుండా చూస్తూ, ఒక వేళ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలకు ఉపక్రమిస్తున్నది. అలాగే అడవులను, పర్యావరణాన్ని రక్షించేందుకు ఇతర చర్యలతో పాటు, అతి ముఖ్యమైన తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి గత కొన్ని సంవత్సరాలుగా యుద్ధ ప్రాతిపదికపై కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సంరక్షణకు కృషి చేస్తున్నది. ప్రభుత్వాలు ఏదో చేయాలని మిన్నకుండి పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

## శ్రీశైలం డ్యాం, శ్రీశైల జలాశయానికి తగ్గిన వరద కృష్ణానది





మనగలం : శ్రీశైలం డ్యాం, శ్రీశైల జలాశయానికి తగ్గిన వరద కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం తగ్గింది. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయాని కి 18,964 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. అందులో జూరాల ప్రాజెక్టు నుండి 16,717 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 2,247 క్యూసెక్కుల నీరు వచ్చి చేరగా డ్యామ్ నీటిమట్టం 833.20 అడుగులకు చేరుకుంది. గడిచిన 24 గంటల వ్యవధిలో జలాశయంబ్యాక్ వాటర్ ద్వారా కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 2,465 క్యూసెక్కులన్నిటిని విని యోగించుకొని 1.182 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి, తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 830 క్యూసెక్కుల నీటిని ఉపయోగించు కొని 0.372 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. అలాగే మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 480 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా నీటి ఆవిరి రూపంలో 207 క్యూసె క్కుల నీరు ఆవిరైంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 52.8918 టీఎంసీల నీరు నిల్వగా నమోదైం ది. అయితే గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది మే నెలలోనే శ్రీశైలానికి వరద ప్రవాహం ప్రారంభం కావటం విశేషం.

## రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి విమాన సర్వీస్ ఎంతో కీలకం


- విజయవాడ – కర్నూలు విమాన సర్వీసుల పోస్టర్ విడుదల చేసిన మంత్రి టి.జి భరత్
- రాయలసీమలో డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రిక్, గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన ప్రాజెక్టులు
- కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది
- పారిశ్రామికవేత్తలు, సీనియర్ అధికారులు, జడ్జిల రాకపోకలకు విమాన సర్వీసు ఎంతో కీలకం
- రాష్ట్ర మంత్రి టి.జి భరత్



మన గళం న్యూస్ నెట్ వర్క్ : రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో మంత్రి టి.జి భరత్ విజయవాడ – కర్నూలు విమాన సర్వీసుల షెడ్యూల్ పోస్టర్లను విడుదల చేశారు. జూలై 2వ తేదీ నుండి విజయవాడ నుండి కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి విమాన సర్వీసులు నడిపేందుకు ఇటీవలె కేంద్ర విమానయాన శాఖ అంగీకరించింది. వారంలో మూడు రోజుల పాటు ఈ విమాన సర్వీసు నడుస్తుందని ఇండిగో ప్రతినిధులు తెలిపారు. విజయవాడలో మధ్యాహ్నం 03.45 గంటలకు బయలుదేరి ఓర్వకల్లుకు 04.50 గంటలకు చేరుకుంటుందని, 05.10 గంటలకు ఓర్వకల్లులో బయలుదేరి విజయవాడకు 06.15 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. విమాన టికెట్ ధర రూ.2533 నుండి మొదలవుతాయని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ రాయలసీమలో భారీగా పరిశ్రమలు రానున్నాయని తెలిపారు. లేపాక్షి నుండి కొప్పర్తి, ఓర్వకల్లు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఎంతో అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఈ ప్రాంతంలో డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రిక్, గ్రీన్ ఎనర్జీకి సంబంధించిన పరిశ్రమలు వస్తాయన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. ఓర్వకల్లులో సెమీకండక్టర్ల పరిశ్రమ రాబోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2.%ా% పాలసీ విడుదల చేసిన వెంటనే ఈ పరిశ్రమకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయన్నారు. ఓర్వకల్లుకు విమాన సర్వీసు ఉండటం వల్ల పారిశ్రామికవేత్తలు, సీనియర్ ఐఏఎస్ అధికారుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. త్వరలోనే హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటగా ప్రతి సోమ, బుధ, శు క్రవారాల్లో ఇండిగో విమాన సర్వీసు నడుస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రోజూ విమాన సర్వీసు అందుబాటులో ఉండేలా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇండిగో విజయవాడ సేల్స్ మేనేజర్ మోహిత్ కృష్ణ, కర్నూలు సేల్స్ మేనేజర్ రవిబాబు, విమానాశ్రయ అసిస్టెంట్ మేనేజర్ సుభాని, సుజన్ పాల్గొన్నారు.

## నాగన్న భూముల కబ్జాపై సమగ్రమైన విచారణ చేయాలి

- నాగన్న కుటుంబానికి న్యాయం చేయాలి.
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్




మన గళం,కల్లూరు : కల్లూరు మండలం ఉల్లందకొండ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా వారి కుటుంబం మొత్తం సాగు చేసుకుంటున్న భూమికి హక్కులు కల్పించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక కర్షక భవన్లోని రైతు సంఘం కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జి రామకృష్ణ తో పాటు ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ కృష్ణ సిఐటియు మండల కార్యదర్శి కే మధు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సామాజిక తరగతికి చెందిన నాగన్న కొన్ని ఏళ్లుగా భూమిని సాగు చేస్తున్నాడని ప్రభుత్వం మాత్రం ఆయనకు హక్కు కల్పించడం నిరాకరిస్తున్నది 2022లో స్థానిక తాసిల్దార్ పట్టాలు ప్రదానం చేయాలని కోరడం జరిగిందని వారు తెలిపారు 2023లో భూ పంపిణీ సందర్భంగా సర్వే చేసినప్పటికీ నాగన్న కుటుంబానికి పట్టాలు రాలేదని వారు ఆవేదన తెలిపారు. వీటికి విలువ రావడంతో రియల్ ఎస్టేట్ వారి యొక్క కన్నుబడి వీటిని కాల్ చేయాలనే ప్రయత్నం నిరంతరం సాగిన దాంట్లో భాగంగానే రియల్ టర్లు నాగన్న భూమిని వారి కుటుంబానికి దక్కకుండా చేసే ప్రయత్నం జరిగిందని వారు తెలిపారు ఈ సమస్యపై తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రియల్టర్లు ఆక్రమించుకున్న కబ్జా చేసిన భూమిని నాగన్నకు వారి కుటుంబానికి ఇప్పించేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు భూముల సమస్యపై స్థానిక పోలీసులు జోక్యం చేసుకోవడం వారిపై చేయి చేసుకున్నట్లు పత్రికల్లో వార్తలు రావడం బాధాకరమైన విషయమని సామాన్యుల పక్షాన పోలీసులు ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు నాగన్న కు చెందిన భూమిపై అంటే సాగు చేస్తున్న భూమిపై రియాల్టర్లు ఆక్రమించుకున్న వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తు జరపాలని వారు డిమాండ్ చేశారు. నాగన్నకు న్యాయం చేయకపోతే ప్రజా సంఘాలను ప్రజలను కూడగట్టి ఆందోళనకు కొనుక్కుంటామని వారు హెచ్చరించారు.

# పెద్ద ఎత్తున వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ కార్యక్రమం




మన గళం,కల్లూరు : వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు,పాణ్యం మాజీ ఎమ్మెల్యేకాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు,వైసీపీ కార్యకర్తలు పాల్గొని తమ నిరసన తెలియచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, చేసిన మోసాలను తెలుపుతూ పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటి దగ్గర నుంచి ర్యాలీగా కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహసిల్దార్ కె.ఆంజనేయులుకి మెమోరాండం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత, అన్నింటినీ మర్చిపోయిందని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా, ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్' హామీలతో పాటు 143 వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. అలా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను వెన్నుపోటు పొడిచిందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని, దీంతో పిల్లలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు.. ప్రతి ఒక్కరూ ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు. అన్ని రంగాలు తిరోగమనం. స్కూళ్లు, ఆస్పత్రులు అన్నీ నాశనమయ్యాయని, మరోవైపు తొలి ఏడాదిలోనే ఏకంగా రూ.15 వేల కోట్ల కరెంటు బిల్లుల షాక్. ఒక్కటంటే ఒక్క పథకం అమలు చేయకపోయినా ఏడాది కాలంలో దాదాపు రూ.1.50 లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. మరోవైపు యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేయడంతో, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. మహిళలు, బాలికలు, దళితులకు రక్షణ కరువైందని, ఇదీ టీడీపీ కూటమి ప్రభుత్వ నిర్వాకమేనన్నారు. వీటన్నింటిపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా, కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా రాష్ట్రమంతా ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ర్యాలీలు నిర్వహించి, ఎక్కడికక్కడ ఉన్నతాధికారులకు ఇలా వినతి పత్రాలు అందజేస్తున్నామన్నారు. .ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్, వైయస్సార్సీపి కార్పొరేటర్లు,పాణ్యం నియోజకవర్గంలోనీ కల్లూరు, ఓర్వకల్లు, పాణ్యం మరియు గడివేముల మండల నాయకులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ఎంపీలు, సర్పంచులు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెన్నుపోటు కు తరలి వెళ్ళిన అవుకు వైఎస్ఆర్సిపి నాయకులు..




మన గళం అవుకు : నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమానికి అవుకు నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ కునుకుంట్ల రామన్న ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పిలుపుమేరకు వెన్నుపోటు కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు బలిజ సంఘం వైస్ ప్రెసిడెంట్ నీరుకట్టు కిట్టు, జక్కా మధు, వైస్సార్సీపీ యువజన అధ్యక్షుడు కునుకుంట్ల హరి, కార్నేష్, కార్తీక్, మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోట్ల



మన గళం డోన్ మండలంలోని జగదుర్తి గ్రామ సమీపంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న ఎంఎస్ఎంఈ (%మీావీజు%) ఇండస్ట్రియల్ పార్క్ కు శంకుస్థాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై, పార్క్ అభివృద్ధిపై మాట్లాడారు,సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో,దాదాపు రూ.10 కోట్లు వ్యయంతో అభివృద్ధి చేయనున్న ఈ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ఇది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించనుంది. పార్క్ నిర్మాణం అనంతరం ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిక్సూచి చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు వృద్ధికి సహకారం ప్రాంతీయ అభివృద్ధికి బలమైన తోడ్పాటు అవుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో %ూా××జ% వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అభిషిక్త్ కిషోర్ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వెన్నుపోటుకు కదం తొక్కిన వైసీపీ శ్రేణులు..



మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో జూన్ 4 న వెన్నుపోటు దినం సందర్భంగా బనగానపల్లె లో వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులు కదం తొక్కారు. బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం నుంచి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మాజీ శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జూన్ 4 వ తేదీన వెన్నుపోటు దినంగా పాటించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఆయన పిలుపుమేరకు బుధవారం వెన్నుపోటు దినం నిర్వహించాము.మామను, ప్రజలను వెన్నుపోటు పొడిచిన ఘనచరిత్ర చంద్రబాబు ది. సూపర్ సిక్స్ సహా 143 హామీలను తుంగలో తొక్కడం జరిగింది. నాడు బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ పేరుతో ఇంటింటికి ప్రచారం చేసిన ప్రజలను టీడీపీ నాయకులు ప్రజలను మోసం చేయడం జరిగింది. ఏడాది చంద్రబాబు పాలనలో 1,51,604 కోట్ల రూపాయలు అప్పుచేసిన ప్రభుత్వం ఈ చంద్రబాబు ప్రభుత్వం. బనగానపల్లె నియోజకవర్గం లో %దీజజీ=% టాక్స్ కడుతున్న క్రషర్ ఓనర్స్,ఫంక్షన్ హాల్ ఓనర్స్, గౌడన్ ఓనర్స్. నియోజకవర్గం జాతీయ ఉపాధి హామీ పథకంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ పథకంలో దొంగ మస్టర్లు వేసుకోవడం జరిగింది. టిడిపి నాయకులకు వత్తాసు పలుకుతూ అక్రమ కేసులు బనాయిస్తున్న అధికారులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. రాష్ట్ర వ్యాప్తంగా 2.0 రాబోతుంది. ఏ ఒక్కరిని విడిచి పెట్టే ప్రసక్తే ఉండదు. నాడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు 14 లక్షల రూపాయలు అప్పులు చేశాడంటూ గగ్గోలు పెట్టిన చంద్రబాబు అండ్ కో నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండానే లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తున్నారు. తల్లికి వందనం, మహిళలకు ఉచితబస్ ,మూడు ఉచిత సిలిండర్లు,ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాల ప్రతి ఆడబిడ్డకు 1500 రూపాయలు,నిరుద్యోగ భృతి లాంటి ఏ పథకాన్ని ప్రజలకు అందించకుండానే లక్షా యాభై వేల కోట్ల రూపాయలు అప్పు చేసిన వైనం ఈ కూటమీ ప్రభుత్వానిది. ప్రజలకు నమ్మించి నట్టేట ముంచిన ప్రభుత్వం ఏది అంటే ఈ కూటమి ప్రభుత్వం కరెంట్ ఛార్జీల పెంపుతో పేదల నడ్డి విరుస్తున్నారు. ఇంటి వద్దకే రేషన్ వ్యవస్థను రద్దు చేసి పేదల కడుపు కొడుతున్నరు.ల హామీల అమలు పై ప్రశ్నించే గొంతులను రెడ్ బుక్ రాజ్యాంగం తో నొక్కేస్తున్న వైనం. ప్రసంగం అనంతరం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి , నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి , వైయస్సార్ పార్టీ నాయకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి , అవుకు మండలం వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రామ్మోహన్ రెడ్డి , గుండం సూర్యప్రకాశ్ రెడ్డి , పోచ షీలా రెడ్డి , అబ్దుల్ ఖైర్, అత్తర్ జాహిద్ హుస్సేన్, బనగానపల్లె ,కొలిమిగుండ్ల ,సంజామల, అవుకు, కోవెలకుంట్ల మండల వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలంటూ తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు.






గురువారం
05 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# శిరివెళ్ల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**– 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించండి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, శిరివెళ్ల :65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రభుత్వ చౌక దుకాణ డీలర్లను ఆదేశించారు. బుధవారం శిరివెళ్ల మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ చౌక దుకాణం, తాసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిరివెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ చౌక దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేస్తూ స్టాక్ మేరకు నిల్వలను పరిశీలిస్తూ ఇప్పుడు వరకు ఎంత పంపిణీ చేశారు? ఇంకా పంపిణీ చేయాల్సిన సరకు వివరాలను స్టాక్ రిజిస్టర్ లో పరిశీలించారు. ప్రతి ప్రభుత్వ చౌక దుకాణం వద్ద సమయ వేళలు పేర్కొంటూ అందరికీ కనపడేలా బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు 65 సంవత్సరాలు పైబడిన వారి ఇంటింటికి వెళ్లి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీలర్లను కలెక్టర్ ఆదేశించారు. కార్డుదారులకు నిత్యావసర వస్తువులను పారదర్శకంగా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. తొలుత కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేస్తూ కాలం చెల్లిన మందులను పంపిణీ చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను కూడా పరిశు భ్రతతా చర్యలు పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్లు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో వుండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కార చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దారును కలెక్టర్ ఆదేశించారు. మార్గమధ్యంలో గ్యాస్ డెలివరీ చేసే బాయ్ నుండి బిల్లులను పరిశీలిస్తూ గ్యాస్ ధర కంటే అధికంగా వసూలు చేయడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ మరోసారి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. రేషన్ దుకాణాలు, గ్యాస్ ఏజెన్సీలను తాసిల్దారులు తనిఖీలు చేస్తూ ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# జీఎస్టీ జరిమానా కట్టాల్సిందే

మన గళం తనపై విధించిన రూ.273.50 కోట్ల జీఎస్టీ జరిమానాను సవాలు చేస్తూ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్ట్ తోసిపుచ్చింది. క్రిమినల్ విచారణ తర్వాతే ఇలాంటి జరిమానాలు విధించాలన్న పతంజలి వాదనతో న్యాయమూర్తులు శేఖర్ బి. సరాఫ్, విపిన్ చంద్ర దీక్షిత్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఏకీభవించ లేదు. క్రిమినల్ కోర్టు విచారణ అవసరం లేకుండానే సివిల్ వ్యాజ్యం ద్వారా జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 కింద పన్ను అధికారులు జరిమానాలు విధించవచ్చునని బెంచ్ తేల్చి చెప్పింది. జీఎస్టీ జరిమానా ప్రొసీడింగ్స్‌కు సివిల్ స్వభావం ఉన్నదని, కాబట్టి వాటిపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవచ్చునని వివరణ ఇచ్చింది. పతంజలి ఆయుర్వేదిక్ లిమిటెడ్‌కు హరిద్వార్ (ఉత్తరాఖండ్), సోనీపట్ (హర్యానా), అహ్మద్‌నగర్ (మహారాష్ట్ర)లో తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఈ సంస్థల లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయంటూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు జరిపారు. వస్తువులను సరఫరా చేయకుండా కేవలం కాగితాలపై పన్ను ఇన్వాయిస్‌లు చూపిందంటూ దర్యాప్తు సందర్భంగా ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఘజియాబాద్‌కు చెందిన జీఎస్టీ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ (డీజీజీఐ) గత సంవత్సరం ఏప్రిల్ 19న పతంజలి ఆయుర్వేద్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చారు. జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 122 (1) కింద రూ.273.51 కోట్ల జరిమానాను అందులో ప్రతిపాదించారు. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి 10న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా పన్ను డిమాండ్లను ఉపసంహరించుకున్నారు. అయినప్పటికీ జరిమానా ప్రొసీడింగ్స్‌ను కొనసాగించాలని ఆదాయపన్ను శాఖ అధికారులు నిర్ణయించారు. దీంతో పతంజలి సంస్థ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం పతంజలి పిటిషన్‌ను కొట్టివేస్తూ న్యాయస్థానంద తీర్పు ఇచ్చింది.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

– ఎస్ఎఫ్ఐ




మనగళం, కర్నూలు :ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్లా రంగప్ప మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఉచిత మరియు నిర్బంధ విద్యకు పిల్లల హక్కు చట్టం, 2009 (ఆర్టీఈ) ద్వారా ఉచితంగా ప్రైవేట్, కార్పొరేట్ అన్ హెడెడ్ విద్యాసంస్థలలో పేద బడుగు బలహీన వర్గాలకు 25 శాతం ఉచిత సీట్లు పొందిన విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజులు కడితేనే మీ పిల్లలకు ఇక్కడ ఉచిత సీట్ అలాట్మెంట్ అవుతుంది లేకపోతే మేము మా పాఠశాలలో చేర్పించుకోము. విద్యార్థులు తల్లిదండ్రులు ఎందుకు మేము డబ్బులు చెల్లించాలి, ప్రభుత్వం మాకు ఉచితంగా ఇచ్చిన సీట్లు కదా అని ఆ పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే ఆ యాజమాన్యం మీరు ఎవరికైనా చెప్పుకోండి మాకు మాత్రం కచ్చితంగా డబ్బులు చెల్లిస్తేనే మీ పిల్లల్ని ఆ పాఠశాలలో చేర్పించుకుంటాము లేకపోతే లేదు అని కరాకండిగా చెప్పే పరిస్థితి ఈరోజు మన జిల్లాలో ఏర్పడింది కాబట్టి మీరు తక్షణమే ఆర్టీఈ 12 (1)(2) నిబంధన ప్రకారం ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోని ఆర్టీఈ ద్వారా ఏ పాఠశాలలు అయితే విద్యార్థులకు సీటు వచ్చిందో ఆ పాఠశాలల్లో ఎలాంటి డబ్బులు చెల్లించకుండా విద్యార్థులను చేర్పించుకోనేల చర్యలు తీసుకోవాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యాసంస్థల సంబంధించి ఎలాంటి అడ్మిషన్లకు అనుమతులు ఇవ్వకముందే జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం ముందస్తు అడ్మిషన్ చేయడమే కాక విద్యనే వ్యాపారంగా చేసుకుని జీవో నెంబర్ 1 నిబంధనలను తుంగలో తొక్కుతూ ఫీజుల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నాడు. అలాగే టెక్నో, ఈ టెక్నో, ఒలంపాడ్, అని పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడం. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, షూ, బెల్ట్, నోట్ బుక్స్, ఇలా విచ్చలవిడిగా పాఠశాల యాజమాన్యమే తరగతుల వారిగా డబ్బులు నిర్దేశించి తక్కువ రేటు కొనుక్కొని విక్రయించి అధిక రేటుకు అమ్ముతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా వ్యవహరించటం వారి అవినీతికి నిదర్శనం అని యాజమాన్యం అవినీతిలో మండల విద్యాశాఖ అధికారులకు భాగస్వామ్యం ఉందని అర్థం అవుతుంది. కావున మండల విద్యాశాఖ అధికారులు తెలియజేసి పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మేము ఇచ్చిన ఈ వినతిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి పిలుపునిచ్చిన సిపిఐ నాయకులు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక సిపిఐ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడుమూరు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, సిపిఐ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని వారు తెలిపారు సిపిఐ పార్టీ జూలైలో జిల్లా మహాసభలు కర్నూల్లో జరుగుతున్నాయని ,ఆ మహాసభలు జయప్రదం చేయాలని ,అలాగే పార్టీ శాఖ మహాసభ జయప్రదం చేస్తూ, పట్టణ మహాసభలను జయప్రదం చేస్తూ, మండల మహాసభ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి, కేవలం పెన్షన్ల వరకే పరమైతే అయినాడు గాని, మిగతా పథకాలను అమలు చేయలేదని ఆయన విమర్శించారు. రైతులకు అన్నదాత సుఖీభవ, తదితర పథకాలను ప్రవేశపెట్టి సంవత్సరకాలం కలిసినా కూడా ఇంతవరకు రైతులను ఏ రకంగా కూడా ఆదుకోలేదని ఆయన ఆవేదన చెందారు. అందుకోసమే భవిష్యత్తులో సిపిఐ పార్టీ చేసే కార్యక్రమాల్లో అందరూ కూడా పాల్గొనాలని, అలాగే పార్టీ శాఖ మహాసభను జయప్రదం చేయాలని, పట్టణ మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బిగిడ్డయ్య,, సహాయ కార్యదర్శి,ఎస్ మునియప్ప లు మాట్లాడుతూ,, కోడుమూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ ప్రజాసంఘాల శాఖలన్నింటి కూడా మహాసభలు జరుపుకొని పట్టణ మండల మహాసభలు జరుపుకొని జిల్లా మహాసభలకు సంసిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ ,,సిపిఐ మండల కార్యదర్శి బి రాజు,, ఏఐటీయూసీ నాయకులు బి మునిస్వామి, డి భాస్కర్ ,ఆటో మధు, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బజారి సుంకన్న శివుడు తదితరులు పాల్గొన్నారు






# ఐపీఎల్ ఫైనల్‌లో 'ఆపరేషన్ సింధూర్'..



మన గళం గత రెండు నెలలుగా క్రికెట్ అభిమానులను అలరిస్తోన్న ఐపీఎల్ టోర్నీ ముగిసింది. మంగళవారం (మే03) అహ్మదా బాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఐపీఎల్ ఛాంపియన్ గా అవతరించింది. మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్ లో పంజాబ్ కింగ్స్ , రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడ్డాయి. పంజాబ్ ను చిత్తు చేసి ఆర్సీబీ మొదటి సారి ఐపీఎల్ టైటిల్ ను సొంతం చేసుకుంది. ఈ ఫైనల్ మ్యాచ్ కు ముందు స్టేడియంలో సాంస్కృతిక కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ముగింపు వేడుకలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక సంగీత ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ప్రముఖ సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ తన దేశ భక్తి గీతాలతో హోరెత్తించారు. శంకర్ మహదేవన్ తో పాటు ఆయన కుమారులు శివం, సిద్ధార్థ్ మహదేవన్ కూడా ఈ వేడుకలో భాగమయ్యారు. ఈ సందర్భంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని ప్రశంసిస్తూ శంకర్ మహదేవన్, ఆయన బృందం ఆలపించిన పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. దీనికి తోడు నృత్యకారులు 'త్రివర్ణ థీమ్' దుస్తులు ధరించి చేసిన ప్రదర్శన కూడా ఆహుతులను ఆకట్టుకుంది. ఏ వతన్ మేరే వతన్, కంధోన్ సే మిల్తే కదమ్, యే దేశ్ హై వీ జవానో కా, లెహ్రా దో, సబ్సే ఆగే హోంగే హిందుస్తానీ, మా తుజే సలామ్‌తో తదితర దేశ భక్తి గీతాలతో నరేంద్ర మోడీ స్టేడియం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి. అంతకుముందు కూడా , శంకర్ మహదేవన్ తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఒక పోస్ట్ షేర్ చేశాడు. ' అహ్మదాబాద్‌లో జరిగే ఏ ఐజూశ్రీ 20 ఫైనల్స్‌లో సాయుధ దళాల తరపున ప్రదర్శన ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నాను. సాయుధ దళాలకు మా సంగీతం ద్వారా నీరాజనాలు అందించనున్నాం. నా తోటి భారతీయులారా.. వారికి ప్రేమ, గౌరవాన్ని అందించడంలో మీరు మాతో చేరండి!! జై హింద్ .. ఖచ్చితంగా ఉత్తమ జట్టు గెలవాలి' అని శంకర్ మహదేవన్ రాసుకొచ్చారు.

# తొలుత బెంచ్‌కే పరిమితం..



మన గళం ఐపీఎల్ 2025లో ముగ్గురు ఆటగాళ్ళు తమ ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒకప్పుడు బెంచ్ మీద తమ వంతు ఛాన్స్ కోసం వేచి ఉండే ఆటగాళ్ళు తమ జట్టుకు మ్యాచ్ విన్నర్లుగా నిరూపించుకున్నారు. ఈ లిస్ట్‌లో ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ ఇప్పుడు ముగింపు దశకు చేరుకుంది. ఐపీఎల్ 2025 ఫైనల్ శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలోని పంజాబ్ కింగ్స్, రజత్ పాటిదార్ నాయకత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగుతుంది. అదే సమయంలో, ఈ సీజన్ ఐపీఎల్‌లో అంతర్జాతీయ ఆటగాళ్ల నుంచి అన్‌క్యాప్డ్ ప్లేయర్‌ల వరకు అందరూ తమ ప్రదర్శనతో ప్రపంచంలో సంచలనం సృష్టించారు. అదే సమయంలో ఐపీఎల్ 2025లో ముగ్గురు ఆటగాళ్ళు తమ ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఒకప్పుడు బెంచ్ మీద తమ వంతు ఛాన్స్ కోసం వేచి ఉండే ఆటగాళ్ళు తమ జట్టుకు మ్యాచ్ విన్నర్లుగా నిరూపించుకున్నారు. ఈ లిస్ట్‌లో ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. వారు ఎవరో ఇప్పుడు చూద్దాం..

దిగ్వేష్ రతి: రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్ జెయింట్స్ ప్రయాణం ఐపీఎల్ 2025లో ఒడిదుడుకులతో నిండి ఉంది. ఐపీఎల్ ప్రారంభంలో టైటిల్‌కు బలమైన పోటీదారుగా పేరుగాంచిన లక్నో జట్టు ప్లేఆఫ్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. అయితే, లక్నో పేలవమైన ప్రదర్శనకు అతిపెద్ద కారణం ఆటగాళ్ల గాయాలు. కానీ ఈ సీజన్‌లో జట్టు తన డేంజరస్ బౌలింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్న ఆటగాడు వెలుగులోకి వచ్చాడు. ఈ ఆటగాడు మరెవరో కాదు దిగ్వేష్ రతి. ఈ సీజన్‌లో లక్నో తరపున 13 ఇన్నింగ్స్‌లలో 14 వికెట్లు పడగొట్టిన ఈ కుడిచేతి వాటం లెగ్ స్పిన్నర్ తన ఎకానమీ రేటు 8.25 మాత్రమే. ఈ సీజన్‌లో లక్నో తరపున దిగ్వేష్ రతి అతిపెద్ద ఆవిష్కరణగా నిలిచాడు. అతను తన అద్భుతమైన బౌలింగ్‌తో ప్రజలను ఆకట్టుకోవడమే కాకుండా, తన నోట్‌బుక్ వేడుక ద్వారా సీజన్ అంతటా ముఖ్యాంశాలలో నిలిచాడు.

ప్రియాంష్ ఆర్య: పంజాబ్ కింగ్స్ తరపున ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా నిలిచిన ప్రియాంష్ ఆర్య ఐపీఎల్ 2025లో తన జట్టు తరపున చాలా బాగా రాణించాడు. ఈ సీజన్‌లో, అతను ఇప్పటివరకు 16 ఇన్నింగ్స్‌లలో 183.33 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో 451 పరుగులు చేశాడు. ఈ కాలంలో, ఆర్య ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలు సాధించాడు. విశేషమేమిటంటే, 2023 ఐపీఎల్ వేలంలో, ఈ ఆటగాడు 30 లక్షల బేస్ ధరకు అమ్ముడుపోలేదు. ఈ క్రమంలో నిరంతరం సాధన చేస్తూనే ఉన్నాడు. దాని ఫలితం 2025 సంవత్సరంలో పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 3.80 కోట్లకు కొనుగోలు చేసినప్పుడు అతనికి లభించింది. ప్రియాంష్ ఆర్య బ్యాటింగ్ నైపుణ్యాలను చూసిన తర్వాత, అనుభవజ్ఞులు అతన్ని భవిష్యత్తులో భారత జట్టులో స్టార్ ఆటగాడిగా పరిగణిస్తున్నారు.

వైభవ్ సూర్యవంశీ: బీహార్‌కు చెందిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ, ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ ఐపీఎల్ (ఖూూ 2025)లో రాజస్థాన్ రాయల్స్ తరపున చిరస్మరణీయమైన అరంగేట్రం చేశాడు. 14 సంవత్సరాల వయస్సులో ఖూాలోకి అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ, శార్దూల్ ఠాకూర్ వేసిన బంతిని మొదటి బంతిలోనే గ్యాలరీలో పడేశాడు. ఇది చూసి రాజస్థాన్ శిబిరం మాత్రమే కాకుండా ప్రత్యర్థి జట్టు కూడా ఆశ్చర్యపోయింది. ఆ తరువాత, గుజరాత్ టైటాన్స్ పై కేవలం 35 బంతుల్లోనే వైభవ్ సెంచరీ సాధించాడు. 14 ఏళ్ల ఈ ఆటగాడు ఐపీఎల్ లో ఒక భారతీయుడు సాధించిన వేగవంతమైన సెంచరీని బద్దలు కొట్టాడు. అంతకుముందు 15 ఏళ్ల యూసుఫ్ పఠాన్ ఈ రికార్డును నెలకొల్పాడు. ఆ తర్వాత ఈ బుడ్డోడికి అన్ని వైపుల నుంచి ప్రశంసలు రావడం ప్రారంభించాడు. ప్రత్యేకత ఏమిటంటే, వైభవ్ ను భారతదేశ తదుపరి సూపర్ స్టార్ గా పరిగణిస్తున్నారు. అతను త్వరలో భారత సీనియర్ జట్టులో ఆడేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## రాయల్ ఛాలెంజర్స్ విజయం..
## ఆనందంతో ప్రశాంత్ నీల్ ఏం చేశాడంటే..




మన గళం 2025 ఫైనల్లో ఆర్సీబీ గెలవడంతో ఫ్యాన్స్ ఫుల్ సెలబ్రేషన్స్ మునిగిపోయారు. చిన్న, పెద్ద అందరూ రోడ్లపైకి వచ్చిన విక్టరీని ఎంజాయ్ చేశారు. మరోవైపు సినీతారలు సైతం సోషల్ మీడియా వేదికగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తాజాగా డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కు సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరలవుతుంది. అందులో ప్రశాంత్ నీల్ చేసిన పనికి అభిమానులు షాకిస్తున్నారు. ఐపీఎల్ చరిత్రలోనే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారిగా కప్పు కొట్టింది. ఎప్పటికప్పుడు ఈసారి కప్ మాదే.. ఈసారి కప్ మాదే అంటూ 17 ఏళ్లు ఊరించింది. చివరికి ఐపీఎల్ 18వ సీజన్‌లో టైటిల్ కైవసం చేసుకుంది. దీంతో ఆర్సీబీ ఫ్యాన్స్ 18 ఏళ్ల కలను జట్టు నిజం చేసింది. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 18 ఏళ్లుగా ఫ్యాన్స్ ఈ రోజుకోసం నిరీక్షించారు. ఎట్టకేలకు అభిమానుల నిరీక్షణకు తెర దించుతూ ఈసారి కప్ కొట్టామంటూ ఆర్‌సీబీ అభిమానులు దిక్కులు పిక్కటిల్లేలా సంబరాలు చేసుకున్నారు. ఇలా అభిమానుల నుంచి మొదలు సినీ సెలబ్రిటీల వరకు అందరూ సంబరాలు చేసుకున్నారు. తమ భావోద్వేగాలను పంచుకుంటూ సోషల్ మీడియా వేదికగా వీడియోలను షేర్ చేస్తున్నారు. భారీ తెరపై మ్యాచ్‌ను వీక్షించిన ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆర్సీబీ విజయం సాధించిన వెంటనే ఆనందంతో ఎగిరి గంతేశారు. ఆయన సెలబ్రేషన్స్ తాలూకు వీడియోను ఆయన సతీమణి లికితారెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. "ఈ సాలా కప్ నమ్దు. 18 ఏళ్ల కల నెరవేరింది. క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్ ప్రశాంత్ నీల్‌కు ఇది పర్ఫెక్ట్ గిఫ్ట్" అంటూ ఆమె రాసుకొచ్చారు. అంతేకాదు, జూన్ 4 ప్రశాంత్ నీల్ బర్త్‌డే కూడా కావడంతో ఆ ఆనందం రెట్టింపు అయింది. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ కప్పు కొట్టడంతో సర్వాత్ర ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇక సినిమాల విషయానికి వస్తే.. కేజీఎఫ్ సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ షేక్ చేసిన ప్రశాంత్ నీల్.. ఇప్పుడు ఎన్టీఆర్ తో డ్రాగన్ సినిమా చేస్తున్నారు. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ చిత్రాన్ని ఎన్టీఆర్, నీల్ వర్కింగ్ టైటిల్ తెరకెక్కిస్తుండగా.. డ్రాగన్ అనే పేరు ప్రచారంలో ఉంది. భారీ యాక్షన్ మూవీగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని.. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణి వసంత్ నటించనున్నట్లు సమాచారం.

## సెమీ ఫైనల్లో సబలెంక, స్వియాటెక్

మన గళం ప్రతిష్ఠాత్మకమైన ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ విభాగంలో టాప్ సీడ్ అరిన సబలెంక (బెలారస్), ఐదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్) సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లారు. మంగళవారం జరిగిన సెమీ ఫైనల్లో మాజీ నంబర్‌వన్ స్వియాటెక్ 61, 75 తేడాతో ఉక్రెయిన్‌కు చెందిన 13వ సీడ్ ఎలినా స్విటోలినాను ఓడించింది. తొలి సెట్‌లో స్వియాటెక్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. ఏ దశలోనూ స్విటోలినాకు కోలుకునే అవకాశం ఇవ్వలేదు. తన మార్క్ ఆటతో అలరించిన ఇగా ఎలాంటి ప్రతిఘటన లేకుండానే సెట్‌ను దక్కించుకుంది. కానీ రెండో సెట్‌లో స్విటోలినా పుంజుకుంది. అద్భుత ఆటతో ఇగాకు గట్టి పోటీ ఇచ్చింది. ఇద్దరు ప్రతి పాయింట్ కోసం తీవ్రంగా శ్రమించారు. దీంతో పోరు ఆసక్తికరంగా సాగింది. కానీ చివరి వరకు ఆధిక్యాన్ని కాపాడు కోవడంలో సఫలమైన ఇగా టైబ్రేకర్‌లో సెట్ ను గెలుచుకుని సెమీస్‌కు చేరుకుంది. టాప్ సీడ్ సబలెంక క్వార్టర్ ఫైనల్లో చెమటోడ్చి నెగ్గింది. చైనాకు చెందిన 8వ సీడ్ కిన్వెన్ జెంగ్‌తో జరిగిన పోరులో సబలెంక 76, 63తో విజయం సాధించింది. ఆరంభం నుంచే పోరు హోరాహోరీగా సాగింది. ఇద్దరు ప్రతి పాయింట్ కోసం సర్వం ఒడ్డారు. దీంతో సెట్ టైబ్రేకర్ వరకు వెళ్లక తప్పలేదు. ఇందులో ఆఖరు వరకు ఆధిపత్యాన్ని చెలాయించిన సబలెంక సెట్‌ను దక్కించుకుంది. అయితే రెండో సెట్‌లో మాత్రం సబలెంకకు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురు కాలేదు. తన మార్క్ షాట్లతో చెలరేగి సెమీఫైనల్లోకి ప్రవేశించింది. ఇక సెమీస్‌లో స్వియాటెక్‌తో సబలెంక తలపడుతుంది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310